## కులగణనలో
## తెలంగాణ ఒక మోడల్

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2లో..




తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 31-10-2024 | పేజీలు : 16


### స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కోసమే

# బీసీ కమిషన్ ఏర్పాటు




- బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్
- సంగారెడ్డి కలెక్టరేట్లో బీసీ కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై కుల సంఘాల నాయకులతో బహిరంగ విచారణ
- బీసీల అభివృద్ధి కోసం కమిషన్ చిత్తశుద్ధితో పనిచేస్తుంది
- స్థానిక సంస్థలలో బీసీలకు జనాభా ప్రతిపదికన రిజర్వేషన్ల కోసమే కమిషన్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




**సంగారెడ్డి , అక్టోబర్ 30 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించి రాజకీయంగా బీసీలకు సముచిత స్థానం కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారు కోసం ఉమ్మడి జిల్లాల వారీగా బీసీ కుల సంఘాలతో నిర్వహిస్తున్న బహిరంగ విచారణ కార్యక్రమాలలో భాగంగా బీసీ కమిషన్ సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లోని ఆడిటోరియంలో బీసీ కుల సంఘాల నాయకులు రాజకీయ నాయకులు, ఇతర సంఘాల ప్రతినిధులతో బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించారు.బీసీ కమిషన్ చైర్మన్ తో పాటు కమిషన్ సభ్యులు రాయపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్ , శ్రీమతి బాలలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలోజరగకపోవడం వల్ల స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన

మిగతా 2లో




### భూగర్భ జలాల సంరక్షణపై
# దృష్టి సారించాలి

**- జిల్లా భూగర్భ జల శాఖ అధికారి రవిశంకర్**


భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణ పై దృష్టి సారించాలనిజిల్లా భూగర్భ జల శాఖ అధికారి రవిశంకర్ తెలిపారు. భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో బుధవారం కొత్తగడి పాఠశాలలో సీడ్ స్వచ్ఛంద సంస్థ నేషనల్ హైడ్రాలోజి ప్రాజెక్ట్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిజిడబ్ల్యూ రవి శంకర్ మాట్లాడారు.

**వికారాబాద్ ప్రతినిధి, (ప్రజా జ్యోతి):**

వివరాలు 2లో

## రెండు రోజులలో
## విచారణకు హాజరుకండి

రాజ్ పాకాలకు హైకోర్టు ఆదేశం




వివరాలు 2లో

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కోసమే

# బీసీ కమిషన్ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి



నిధులు భారీగా పేరుకుపోయి స్థానిక సంస్థలలో అభివృద్ధినిలిచిపోయిందన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించడం కోసం బీసీ కమిషన్ ఏర్పాటుచేసి ఉమ్మడి జిల్లాల వారీగా బీసీ కుల సంఘాల నాయకుల అభిప్రాయాలు సేకరణ కోసం నిర్ణయించినట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలో కుల గణన కార్యక్రమం సైతం చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాల వారీగా సేకరించిన అభిప్రాయాలు మేరకు ప్రభుత్వానికి తుది నివేదికను సమర్పించి బీసీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించేలా చర్యలు చెప్పడం ఉన్నట్టు తెలిపారు. బీసీ కమిషన్ బీసీల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటయింది అన్నారు. బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగడం కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు బీసీలకు జనాభా ప్రాతిపదికన అందేలా చేయడం కోసం బీసీ కమిషన్ కృషిచేయునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ బీసీల సమస్యల పరిష్కారం చేయడం కోసం కమిషన్ ఏర్పాటు చేయడం సంతోషించ దగ్గ విషయమని బీసీలు సామాజిక ఎదుగుదల కోసం ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిందని కమిషన్ కు కుల సంఘాల నాయకులు రాజకీయ పార్టీల నాయకులు తమ తమ అభిప్రాయాలను తెలిపి బీసీ సంక్షేమం కోసం తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, ఏం. నగేష్, మహ్మద్ హామీద్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్, సంబంధిత జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు, కులసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

## భూగర్భ జలాల సంరక్షణ పై

# దృష్టి సారించాలి



వికారాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 30(ప్రజా జ్యోతి): భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణ పై దృష్టి సారించాలనిజిల్లా భూగర్భ జల శాఖ అధికారి రవిశంకర్ తెలిపారు. భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో బుధవారం కొత్తగడి పాఠశాలలో సీడ్ స్వచ్ఛంద సంస్థ నేషనల్ హైడ్రాలోజి ప్రాజెక్ట్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిజిడబ్ల్యూ రవి శంకర్ మాట్లాడుతూ...జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు లేనందున, వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం, వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు. బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులు అనుసరించకూడదని, రైతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాస్త్రీయంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఎస్. నాగబ్రహ్మ చారి మాట్లాడుతూ... అవగాహన కార్యక్రమాలతో విద్యార్థుల ద్వారా వారి తల్లితండ్రులకు, ఇతర రైతులకు, మహిళలకు భూగర్భ సంరక్షణ పద్ధతులు, నీటి పొదుపు వివరాలను తెలియ చెప్పాలనేదే తమ సంస్థ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు ద్వారా విద్యార్థులను అలోచింప చేసి వారికీ బహుమతులు అతిధుల ద్వారా అందచేయడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, విద్యార్థులచే జల ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు, స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకు మ్యాజిక్ షో ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ జాలశాఖ హైడ్రో జియోలాజిస్ట్ వజీయుద్దిన్, డాక్టర్ కె. భాగ్య, జియోఫిసిస్ట్ వ్యవసాయ విస్తరణ అధికారి సరిత, ప్రధానోపాధ్యాయులు వీరకాంతం, దత్తత్రేయ, కేశవపల్లి, వికారాబాద్ ఎఫ్పిఓ డైరెక్టర్ లు అంజయ్య, వాళ్య, సీడ్ స్వచ్ఛంద సిబ్బంది అమరేశ్వర చారి, మేజీషియన్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

---

# కులగణనలో తెలంగాణ ఒక మోడల్

## డిప్యూటీ సీఎం భట్టి

రాష్ట్రంలో చేపట్టనున్న కులగణన దేశవ్యాప్తంగా ఒక మోడల్ గా నిలుస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సచివాలయంలో సామాజికవేత్తలు, మేధావులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. కులగణనలో చేయాల్సిన మార్పులు, చేర్పులు ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారితో సమాలోచనలు జరిపారు.

రాష్ట్రంలో వచ్చే నెల 6 నుంచి చేపట్టనున్న కులగణనకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక, దిశా నిర్దేశం చేయడానికి మంగళవారం కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి సమాచారం తీసుకునేందుకు ఇంకా ఎలాంటి ప్రశ్నలు వేస్తే బాగుంటుంది అని వారిని సలహాలు అడిగారు. రాష్ట్రవ్యాప్తంగా 300 మంది సామాజికవేత్తలు, మేధావులు, అభ్యుదయ వాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను, సందేశాలను పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. వీరితో పాటు కుల సంఘాలు, యువజన సంఘాలను పిలిచి వారి అభిప్రాయాలు తీసుకుంటామని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ%% ఎన్నికలకు ముందు కామారెడ్డిలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ బహిరంగ సభలో కులగణన చేస్తామని ప్రకటించామని, ఆ తర్వాత కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ అంశాన్ని పొందుపరిచామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసెంబ్లీలో తీర్మానం చేసి ఇచ్చిన హామీని అమలు చేయడానికి కార్యరూపం తీసుకువచ్చామని తెలిపారు. పాత కమిషన్ కాలం ముగిసిన వారంలోపే కొత్త బీసీ కమిషన్ వేశామని, బీసీ సంక్షేమం అభ్యున్నతి పట్ల ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కోదండరాం, ప్రొఫెసర్ సింహాద్రి, సామాజిక విశ్లేషకుడు పాశం యాదగిరి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

---

# రెండు రోజులలో విచారణకు హాజరుకండి

హైదరాబాద్

పోలీసుల నోటీసుల నేపథ్యంలో రాజ్ పాకాల హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. పోలీసులు అక్రమంగా ఈ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని, తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలివ్వాలని పిటిషన్‌లో ఆయన కోరారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. పోలీసుల ఎదుట హాజయ్యేందుకు ఆయనకు రెండు రోజుల సమయం ఇచ్చింది. రాజ్ పాకాల తరఫున మయూర్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఇంట్లో పార్టీ చేసుకుంటే అక్రమంగా పోలీసులు వచ్చి దాడి చేశారన్నారు. ఆయన సంస్థలో పని చేసే ఉద్యోగికి డ్రగ్స్ పాజిటివ్ వస్తే రాజ్ పాకాలను నిందితుడిగా చేర్చారని కోర్టుకు వివరించారు. రాజకీయ దురుద్దేశంతోనే కేసు పెట్టారని, ఇవాళ ఉదయం 9.30కి నోటీసులు ఇచ్చి.. 11 గంటలకు విచారణకు రమ్మన్నారని కోర్టుకు తెలిపారు.

పోలీసుల తరఫున అదనపు ఏజీ ఇమ్రాన్ ఖాన్ వాదనలు వినిపించారు. అరెస్టు చేస్తామని తాము ఎక్కడా చెప్పలేదని, ఇప్పటి వరకు ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. అక్రమంగా మద్యం బాటిళ్లు లభించడంతోపాటు విజయ్ మద్దూరి అనే వ్యక్తికి డ్రగ్స్ పరీక్షలో పాజిటివ్ వచ్చిందని చెప్పారు. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని, నిబంధనల ప్రకారమే రాజ్ పాకాలకు 41ఏ నోటీసులు ఇచ్చామని వివరించారు. దర్యాప్తులో తీవ్ర నిర్ణయాలేమీ తీసుకోబోమని కోర్టుకు తెలిపారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం పోలీసుల ఎదుట హాజరయ్యేందుకు పిటిషనర్‌కు రెండు రోజుల గడువు ఇచ్చింది. చట్టప్రకారం ముందుకెళ్లాలని పోలీసులను ఆదేశించింది.






# కులగణన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

## – టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

కులగణన కార్యక్రమం చాల ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ నేతలకు సూచించారు.బుధవారం గాంధీభవన్ లో కుల గణన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టబోయే ఈ కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలవబోతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త కీలకంగా తీసుకోవాలన్నారు.రాహుల్ గాంధీ సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు.భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ కులగణనపై స్పష్టమైన ప్రకటన చేశారని వెల్లడించారు.ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కులగణన చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కులగణనపై సాహసోపేత కార్యక్రమాలను తీసుకున్నారని చెప్పారు.దీనికి పార్టీ సంపూర్ణంగా అండగా నిలబడి కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

# యోలో షాపింగ్ మాల్ ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి

**జహీరాబాద్, అక్టోబర్ 30( ప్రజా జ్యోతి న్యూస్ )**



పట్టణంలోని దీపావళి పండుగ సందర్భంగా బ్లాక్ రోడ్ సమీపంలో(యోలో) మెన్స్ వేర్ షాపింగ్ మాల్ ని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం (యోలో) మెన్స్ వేర్ షాపింగ్ మాల్ యజమాని రాంరాజ్,వర్మ సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ని మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులను పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి,భీమయ్య,మాజీ వైస్ యం.పి.పి.వి.రాములు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు జమిలాల్లోద్దీన్, సిడిసి డైరెక్టర్ జి.మల్లారెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి తడిసిన ధాన్యం

## -అయోమయంలో అన్నదాత



**అందోలు, అక్టోబరు30 (ప్రజాజ్యోతి):** బుదవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ఆరబెట్టిన దాన్యం తడిసి ముద్దయింది. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పంట తేమ శాతం తగ్గించుటకు రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టారు. బుదవారం సాయంత్రం ఒక్కసారిగా వచ్చిన వర్షం కారణంగా చేతికొచ్చిన పంట తడిసిపోయింది. అకాల వర్షంతో అందోలులో పలు చోట్ల పంట నీటి పాలైయింది. మరి కొన్ని చోట్ల దాన్యం పూర్తిగా తడిసిపోయింది. ఆకాశంలో మేఘాలు లేనప్పటికీ ఒక్కసారిగా భారీ వర్షం వచ్చిందని, ధాన్యాన్ని కుప్పలు కూడా చేయలేకపోయామని అన్నదాతలు వాపోయారు. తడిసిన ధాన్యాన్ని ఎవరు కొంటారు? తడిసిన ధాన్యం అని తరుగుల పేరుతో మిల్లర్లు అందిన కాడికి దోపిడీ చేస్తారని రైతులు దిగులు పడుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు నష్టపోకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

# పేకాట స్థావారంపై పోలీసుల దాడి : ఎస్సై వెంకట్ రెడ్డి

## పేకాట ఆడుతూ పట్టు బడ్డ 5 మందిపై కేసు నమోదు

**సిర్గాపూర్ అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ కిషన్ నాయక్ తండాలో మంగళవారం నాడు అర్ధ రాత్రి రాథోడ్ రాజు ఇంటి ముందు పేకాట ఆడుతూ పట్టు బడ్డ ఐదు మంది పై కేసు నమోదు. ఎస్సై వెంకట్ రెడ్డి గ్రామ కిషన్ నాయక్ తండాలో పేకాట ఆడుతున్నారని సమాచారం ప్రకారం నమ్మదగిన సమచారం రావడంతో ఎస్సై వెంకట్ రెడ్డి పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ తుకారాం, ప్రవీణ్ ,కరుణాకర్, సర్దార్ తో కలిసి రైడ్ చెయ్యగా ఐదు మంది పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో రాథోడ్ బిక్కు, జాదవ్ బ్యాన్సిరామ్, రాథోడ్ ఖుషి, రాథోడ్ మనోహర్, రాథోడ్ సంతోష్ లు పట్టుబడ్డారు. పట్టు బడ్డవారి నుండి మొత్తం 21760/- రూ", 5 సెలిపోన్లు సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. పట్టుబడ్డ వారిని కోర్టు లో ప్రవేశ పెట్టడం జరుగుతుందని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు.దీపావళి పండగ ఉందని ఎవరైన పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.




# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఇద్దరికి తీవ్రగాయాలు



**అల్లాదుర్గం అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. అల్లాదుర్గం సమీపంలోని జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలు అయిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల స్థానికుల కథనం ప్రకారం తమ సమీప బంధువుల అంత్యక్రియల నిమిత్తం గౌరవం నుండి హైదరాబాద్ కు తన భార్యతో పాటు బైక్ పై తిరిగి వస్తున్న కోరుబోయిన అంజయ్య, అల్లాదుర్గం శివారులోని 161 జాతీయ రహదారి పై ప్రయాణిస్తుండగా ముందుగా వెళుతున్న లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో బైక్ నడుపుతున్న అంజయ్య, భార్య సవిత ట35ఉ అక్కడికక్కడ మృతి చెందగా, బైక్ పై ఉన్న అంజయ్య, తన తమ్ముడి కుమారుడు చరణ్ కు తీవ్ర గాయాలైనట్లు ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# విషాదం.. పిడుగు పడి ఇద్దరు మృతి



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని ధనుర గ్రామంలో సాయంత్రం ఊరికి దగ్గరలో ఉన్న చెరువు సమీపంలో గొర్లు మేపుతున్న సమయంలో సుమారు ఆరు గంటలకు భారీగా వర్షం పడుతున్న సమయంలో ఒక్కసారిగా పిడుగుపడి డాకురి భరత్ (15) పదవ తరగతి విద్యార్థి, బందారు బేతయ్య (46) లు అక్కడికక్కడే మృతిచెందారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# బిసి కమీషన్ ముందు ముదిరాజుల ప్రతిపాదనలు





**- జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలి**
**- ముదిరాజులను బిసి-డి నుండి బిసి-ఎ లోకి మార్చాలి**
**- ప్రతీ మండల కేంద్రంలో చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలి**
**-ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ ముదిరాజ్**


**అందోలు, అక్టోబరు30 (ప్రజాజ్యోతి):** జిల్లా కేంద్రంలో బిసి కమిషన్ బహిరంగ విచారణ సందర్భంగా బిసి కమీషన్ ముందు ముదిరాజ్ నాయకులు తమ ప్రతిపాదనలను అందజేసారు. బిసి కులగణన గురించి జిల్లా కేంద్రానికి వచ్చిన కమిషన్ సభ్యులకు ముదిరాజ్ కులస్తుల తరపున వినతి పత్రం రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు పి నారాయణ ముదిరాజ్, అందొల్ నియోజకవర్గం కన్వీనర్ డి బి నాగభూషణం, ఇంచార్జీ చాపల వెంకటేశం, అందొల్ మండల అధ్యక్షుడు గంగాధర్, వెంకట రాములు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ కులాన్ని బిసి-డి గ్రూప్ నుండి బిసి-ఎ గ్రూపుకు మార్చాలని, గతంలో రాజశేఖర్ రెడ్డి సిఎం గా ఉన్నపుడు ముదిరాజ్ లను బిసి-ఎ గ్రుపులోనికి మార్చిన జి ఓ ను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రతి మండల కేంద్రాల్లో చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడం ద్వారా రాజకీయంగా ముదిరాజుల వెనకబాటుతనాన్ని దూరం చేయాలని, మత్స్య కోఆపరేటివ్ ఫెడరేషన్ కు వెంటనే ఎన్నికలు జరపాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో ముదిరాజ్ కులస్తులు బి సి కమిషన్ ముందు హాజరు అయినారు.

# జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డా.సిద్దం ఉజ్వల్ రెడ్డి జన్మదినం

## ఘనంగా అయ్యప్పస్వామి అభిషేకం అన్నదాన కార్యక్రమం

**జహీరాబాద్, అక్టోబర్ 30( ప్రజా జ్యోతి న్యూస్ )** బుధవారం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, నిరంతర శ్రామికుడు, ఏఆపదలో ఉన్న అన్న అనగానే నేను ఉన్నాను అని ధైర్యంచెప్పేనాయకుడు ,జహీరాబాద్ పార్లమెంట్ స్థాయిలో ఎన్నో మెడికల్ క్యాంపులు పెట్టి ఎంతో మంది నిరుపేదల గుండెల్లో స్థానం సంపాదించు కుని, ఎంతో మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు, ఎంతో మంది మెడికల్, ఇంజనీరింగ్, నిరుపేద విద్యార్థులకు తన వంతుగా ఆర్థిక సహాయ సహాకారాలు అందిస్తూ జహీరాబాద్ ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న మాయువ నాయకులు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి కీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఇంకా ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని, వారు రాజకీయంగా ఉన్నతంగా ఉండాలి అని కోరుకుంటూ జహీరాబాద్ అయ్యప్ప గురు స్వాములు రాజశేఖర్, గోల్ల.భాస్కర్, రవి మోహన్, జగన్నాథ్ రెడ్డి, కొండల్ రెడ్డి, చందూ సాబ్నే వారు మరియు అయ్యప్ప స్వాముల అధ్వర్యంలో బుధవారం ఉదయం అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం రాజశేఖర్, రవిమోహన్ & టీం ఆధ్వర్యంలో జహీరాబాద్ టౌన్ అయ్యప్ప స్వామి మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





# అత్యాచారం కేసులోని నిందితుడికి రిమాండ్ విధించిన కోర్ట్

**జహీరాబాద్, అక్టోబర్ 30( ప్రజా జ్యోతి న్యూస్ )** బుధవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని హద్నూర్ పోలీసులు అత్యాచారం కేసులో నిందితుడు కొనిగిరి అనిల్ కుమార్ తండ్రి చంద్రప్ప బషీరాబాద్ మండల జీవంగి, వికారాబాద్ జిల్లా వాసిని బుధవారం అరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరు పర్చిన అనంతరం జడ్జి 14 రోజుల రిమాండ్ విధించినట్లు రూరల్ సి ఐ జక్కుల హన్మంత్ తెలిపారు.





# ప్రజలకు విద్యుత్ చార్జీల భారీ నుండి కాపాడిన బిఆర్ఎస్

**జహీరాబాద్, అక్టోబర్ 30( ప్రజా జ్యోతి న్యూస్ )**
ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ బోర్డుకు బిఆర్ఎస్ ఇచ్చిన విజ్ఞప్తి మేరకు కరెంటు రేట్లు పెంచకుండా పెంచే నిర్ణయాన్ని ఉప సర్వించు కోవడాన్ని స్వాగతిస్తూ దీనిని బిఆర్ఎస్ విజంగా భావిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజి రాష్ట్ర మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు, స్థానిక శాసన సభ్యులు కోనింటి మాణిక్ రావు పిలుపు మేరకు విజయోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాణా సంచా కాల్చి సీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ కరెంటు చార్జీలు పెంచడం వల్ల పేదల పైన భారం పడు తుందని భావించిన బిఅర్ఎస్ పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్, మాజి విద్యుత్ శాఖ మంత్రివర్యులు జగదీష్ రెడ్డి, మాజి స్పీకర్ మధుసూదన చరి ముందస్తుగా ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిటీ బోర్డుకు విన్నవించడం జరిగిందని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల పేదల పైన పెను భారం తగ్గిందని ఇది బిఆర్ఎస్ విజయవని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, మోగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, ఇప్పెపల్లి పాక్స్ చైర్మన్ మచెందర్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజి కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, ఉద్యమ కారులు, బిఅర్ఎస్ వి నాయకులు,మాజి సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, పట్టణ వార్డ్ అధ్యక్షులు,కార్యదర్శుల, తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## -మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు

**తొగుట అక్టోబర్30 (ప్రజా జ్యోతి ):**
తెలంగాణ ప్రజలకు దీపావళి పండగ శుభాకాంక్షలు తెలిపారు బుధవారం రోజున మాజీ ఎంపిటిసి కంకణాల నర్సింలు మాట్లాడుతూ . చీకటిని పారద్రోలి వెలుగునిచ్చే దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ పర్వదిన వేడుకను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని కోరారు. ప్రధానంగా భారతదేశంలో జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగలో ఒకటని చెప్పారు. దీపావళి ఆనందం విజయంతో పాటు సామ్రాస్యాన్ని గుర్తు చేసే పండుగ అని అభివర్ణించారు. హిందూ పురాణాల ప్రకారం నాడు 14 సంవత్సరాల ప్రవాసం తర్వాత రాముడు అయోధ్యకు తిరిగి వచ్చాడనే విశ్వాసం ప్రజల్లో ఉందన్నారు. ఈ ప్రవాస కాలంలో అతను రాక్షసుల తోను లంక యొక్క శక్తివంత పాలకుడైన రావణ రాజుతో పోరాడాడాని తెలిపారు. తిరిగి రాముడు వచ్చినప్పుడు, ఆ అయోధ్య ప్రజలు ఆయనను స్వాగతించారని, అతని విజయాన్ని జరుపుకోవడానికి ప్రతీకగా దీపాలు వెలిగించారనేది చరిత్ర చెబుతుందని స్పష్టం చేశారు. అప్పటినుండి చెడుపై మంచి విజయాన్ని ప్రకటించడాన్ని దీపావళి పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. దీపాల కాంతుల వలె తెలంగాణలోనూ ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. మనలో అజ్ఞాన అంధకారాన్ని తొలగించి చైతన్యాన్ని రగిలించి బంగారు తెలంగాణ సాధనలో నూతన ఉత్తేజంతో ముందడుగు వేయాలన్నారు. అలాగే బానసంచ పేల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.







## సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే పై అవగాహన కార్యక్రమం.

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఎంపిడీవో కార్యాలయంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి ,రాజకీయ మరియు కుల సర్వే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిపిఓ యాదయ్య హాజరయ్యారు.ఎన్యుమరేటర్స్ కు మరియు సూపర్వైజర్లకు ఇంటింటి సర్వే గురించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఓ యాదయ్య మాట్లాడుతూ ఈ సర్వే నవంబర్ 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరుగుతుందని 150 ఇండ్లకు ఒక ఎన్యుమరేటర్,పది మంది ఎన్యుమరేటర్ల కు ఒక సూపర్వైజర్ ఉంటారని ఈ సర్వేలో 70 ప్రశ్నలు ఉంటాయని ఒక్కొక్క ఇంటికి 45 నిమిషాల సమయం పడుతుందని వాటిలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తగా సర్వే చెయ్యాలని వారు అన్నారు. ఇందులో భాగంగా ఎన్యూమరేటర్స్ గా పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు , ప్రతి మండలానికి ముగ్గురు మాస్టర్ ట్రైనర్స్ లను నియమించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో తులసిరామ్ ఎంపీడీవో విఠల్, ఎంపీవో రియాజుద్దీన్ ఆర్డబ్ల్యూఎస్ సాయి కృష్ణ,ఆర్ఐ సాయి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి



మెదక్ (ప్రజాజ్యోతి ) మెదక్ జిల్లా ప్రజలందరికి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకోవడం మన సంప్రదాయమన్నారు. సమృద్ధికి సంకేతమైన లక్ష్మీదేవిని ఆరాధించడం, కేదారీశ్వర వ్రతాలు చేయడం కూడా దీపావళి పండగ విశిష్టత అన్నారు. ప్రజలందరు పండుగను సంతోషంగా జరుపుకోవాలని, పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకొవాలని సూచించారు.

# భూ బాధితులకు న్యాయం చేయాలి

### తహసిల్దార్ దివ్యకు వినతి పత్రం అందజేత



రాయపోల్ అక్టోబర్ 30 ప్రజా జ్యోతి రాయపోల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు కోసం తీసుకున్న 5.25 ఎకరాల ప్రభుత్వ భూమిని తీసుకున్నారని, ఆ భూమిని సాగు చేసుకుంటున్న భూనిర్వాసితులకు న్యాయం చేయాలని భూ బాధితుడు కూచిగారి నర్సయ్య తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయంలో భూ నిర్వాసితుల నర్సయ్య తహసిల్దార్ దివ్యకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ నూతన మండలం ఏర్పడిన తరువాత ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, కేజీబీవీ పాఠశాల తదితర కార్యాలయాలు నిర్మించడానికి ప్రభుత్వ స్థలం లేనందున కొత్తపల్లి శివారులో సర్వే నంబర్ 265 లో గల ప్రభుత్వ స్థలంలో నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అట్టి సర్వే నంబర్ లో కూచిగారి నర్సయ్య, బోడ నర్సయ్య ఇద్దరు రైతులు సాగు చేసుకుంటూ వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ భూమిని కొత్తపల్లి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం జరిగింది. ప్రభుత్వం మూడు సంవత్సరల క్రితం మావద్ద నుంచి భూమి తీసుకొని కేజీబీవీ పాఠశాల భవనం నిర్మాణం చేపడుతుంది. అలాగే పోలీస్ స్టేషన్ నిర్మాణానికి స్థలం సేకరించింది. అప్పుడు ఉన్న అధికారులు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులు భూనిర్వాసితులమైన మాకు ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేయాలని అట్టి స్థలానికి సంబంధించిన పట్ట సర్టిఫికెట్ అందజేయాలని తహసీల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.




## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై శిక్షణ


### - యజమానులు చెప్పిన విషయాలను మాత్రమే నమోదు చేయాలి

### . ఎంపిడిఓ బి. యాదగిరి

జగదేవపూర్, అక్టోబర్30(ప్రజాజ్యోతి) తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఇంటి యజమానులు చెప్పిన విషయాలను మాత్రమే నమోదు చేయాలి అని జగదేవపూర్ ఎంపిడిఓ బి.యాదగిరి అన్నారు.బుధవారం మండల కేంద్రము లోని రైతు వేదికలో సమగ్ర కుటుంబ సర్వే ఎనుమరేటర్స్, సూపర్ వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వము సూచించిన నిబంధనల ప్రకారం గ్రామాల్లో సర్వే నిర్వహించాలని, సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఫారం నింపాలని సూచించారు. అదేవిదంగా కుటుంబ యజమాని కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు నమోదు చేయాలని,ప్రతి కుటుంబం యొక్క సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులానికి సంబంధించిన వివరాలు కుటుంబ యజమాని లేదా, సభ్యులు తెలిపిన వివారాల్ని మాత్రమే నమోదు చేయాలి గాని, సర్వే అధికారి వ్యక్తి గత జోక్యం చేసుకోరాదు అన్నారు.భూములు, రిజర్వేషన్లు, రాజకీయ నేపథ్య వివరాలు అడిగి తెలుసు కోవాలన్నారు. సర్వేలో తప్పులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ మోహన్ రావు,ఉప తహసీల్దార్ రఘువీరా రెడ్డి, మండల పంచాయతీ అధికారి ఖాజా మొహినోద్దీన్,పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ సిబ్బంది, ఎనుమారెటర్స్, సూపర్ వైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

### - చెరుకు శ్రీనివాస్ రెడ్డి




తొగుట అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి): నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలన లో ప్రగతి పతన పురోగమిస్తున్న వేళ ఈ దీపావళి ప్రజలందరి జీవితలలో ఇందిరమ్మ ఇళ్లతో సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ దుబ్బాక నియోజకవర్గ ప్రజానీకానికి దీపావళి శుభాకాంక్షలు.

## బాణసంచా దుకాణదారులు ఫైర్ అగ్నిమాపక అనుమతులు తప్పకుండా తీసుకోవాలి

### బషీరాబాద్ ఎస్ఐ గఫార్



బషీరాబాద్ అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): బాణసంచా దుకాణదారులు ఫైర్ అగ్నిమాపక అనుమతులు తప్పకుండా తీసుకోవాలి బషీరాబాద్ మండల్ ఎస్ఐ గఫర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ గఫర్ మాట్లాడుతూ బాణసంచా దుకాణదారులు ఇండ్ల మధ్య లేకుండా కాలి స్థలాల్లో బాణసంచి దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి ప్రతి దుకాణం వద్ద ఇసుక, నీరు అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అగ్నిమాపక ఫైర్ శాఖ అధికారుల అనుమతులు తీసుకోవాలని నిబంధనను అధిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. దీపావళి సందర్భంగా పూజలు నిర్వహించి ఎవరైనా పేకాట నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును, టపాకాయలు కాల్చేటప్పుడు చిన్నపిల్లలకు జాగ్రత్త పాటించాలి తల్లిదండ్రులు దగ్గరుండి సూచించాలని అన్నారు. మరియు బషీరాబాద్ మండల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆటో- బైక్ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి

### పలువురికి గాయాలు





**బషీరాబాద్ అక్టోబర్ 30 ప్రజా జ్యోతి**

ఆటో- బైక్ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి పలువురికి గాయాలైన సంఘటన బుధవారం రోజు బషీరాబాద్ మండలం నారాయణపూర్ గేటు దగ్గర ఈ సంఘటన చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కర్ణాటక రాష్ట్రం మిర్యాణం గ్రామానికి అనుసంధానం ఉన్న బైరంపల్లి తాండ ఆటో డ్రైవర్ సంతోష్ పత్తి తీయడానికి కూలి మందిని నారాయణపూర్ గ్రామానికి తీసుకువచ్చాడు. సాయంత్రం తిరిగి బైరంపల్లి వెళుతుండగానారాయణపూర్ గేటు దగ్గర తాండూరు నుండి నంద్యానాయక్ తండకు చెందిన మోహన్,హంక్యానాయక్ తాండకు చెందిన రామ్ చరణ్ తాండూరు నుండి బషీరాబాద్ కు బైక్ పై వెళ్తుండగా నారాయణపూర్ నుంచి తాండూరు వెళు _న్న ఆటో కాశీంపూర్ నారాయణపూర్ గేటు దగ్గర ఆటో బైక్ ఎదురుగా ఢీకొని రామ్ చరణ్, మోహన్ రాథోడ్ మృతి చెందగా ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తులు బైక్ పై నుంచి కింద పడిన వ్యక్తులకు తీవ్ర గాయాలయగా ఇట్టి సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వ్యక్తులను చికిత్స నిమిత్తం కొరకు జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని బషీరాబాద్ పోలీసులు తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**దోమ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) :**

మండల పరిధిలోని గుండాల్ గ్రామం తాండ లో చందర్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం నాడు స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు పట్లోల్ల ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రభాకర్ రెడ్డి, దోమ దస్తయ్య, మల్లారెడ్డి,మాజీ ఎంపిటిసి బాలప్ప,మాల శ్రీను,మాణిక్ రెడ్డి, దోమ శ్రీను,మాజీ సర్పంచ్ నార్య చందర్, మల్లేష్,సంతోష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలి







## చిన్నారి బర్త్డేకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

**మోమిన్పేట్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)**

పట్టణాలలో గ్రామాలలో జన్మదిన వేడుకలు ఘనంగా అంగారంగా వైభోగంగా నిర్వహించుకోవాలని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పేర్కొన్నారు బుధవారం మోమిన్ పెట్ మండల పరిధిలోని మురంగపల్లి గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ కూతురు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనందు టిఆర్ఎస్మాజీ మండల్ అధ్యక్షుడు వెంకన్న. వికారాబాద్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి. మొరగపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి. వెల్చాల్ నాయకుడు జె.రమేష్ వెల్చల్ పార్టీ అధ్యక్షడుప్రతాపరెడ్డిఎంపీటీ కుశాల్ కుమార్ తదితరులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ రోజు ఆడపిల్ల పుట్టిందంటే ఇంటికి లక్ష్మీదేవి వచ్చిందని సంతోషపడాలి అని అన్నారు ఆడపిల్లలు అల్లారుముద్దుగా పెరిగి పెద్దవారై మంచి చదువులు నేర్చుకొని బావి భారత పౌరులుగా తయారవుతున్నారని ఆడపిల్లలను చిన్నచూపు చూడకూడదని వాళ్ళు ఎదిగే విధానం చదువులో షార్ప్ గా పిల్లలు చదువుకొని పైకి రావడం జరుగుతుందని ఉద్యోగాలలో ముందు మహిళలే



ఉన్నారని ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ స్కూళ్లలో ఆడపిల్లలే చదువులో విద్య నేర్పటానికి ప్రభుత్వ కార్యాలయంలో ఆడపిల్లలు చదువుకొని ఉద్యోగాలు చేస్తున్న తరుణం మనందరికీ తెలుసు అని ఆయన తెలిపారు జీవితంలో ఆడపిల్ల పుట్టిందంటే లక్ష్మీదేవితో సమానమని అల్లారుముద్దుగా పెంచుకొని వారి బాగోగులు చూసుకుని బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఆయన గ్రహించారు దీపావళి రోజు ఆడపిల్ల పుట్టిందంటే అదృష్టం కుటుంబ సభ్యులందరికీ ఉంటుందని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# పెద్దేముల్ తహశీల్దార్గా బాధ్యతలు చేపట్టిన వెంకటేష్ ప్రసాద్.

**అక్టోబర్ 30 ప్రజా జ్యోతి:-**

వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల తహశీల్దార్ గా వెంకటేష్ ప్రసాద్ బుధవారం రోజు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ వెంకటేష్ ప్రసాద్ ను కలిసిన రెవిన్యూ సిబ్బంది ఆర్ ఐ సైమన్, తో పాటు ఇతర సిబ్బంది శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్ లో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**-జిల్లా స్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక**

**-వివరాలు వెల్లడించిన పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి**





**తాండూర్ అక్టోబర్ 30** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చదువు తోపాటు క్రీడలలో కూడా మంచి శిక్షణ ఇస్తున్నామని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి వెల్లడించారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా జరిగిన అండర్ 17 కబడ్డీ పోటీలలో ఆరు జోన్ల నుండి 19 మండలాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో జరిగిన కబడ్డీ పోటీలలో తాండూర్ మండలం తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ద్వితీయ బహుమతి సొంతం చేసుకున్నారని చెప్పారు. తదుపరి జిల్లా స్థాయిలో నిర్వహించే కబడ్డీ పోటీలకు పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని హర్షం వ్యక్తం చేశారు. అందులో శ్రీధర్,అరవింద్ గౌడ్ నందకిషోర్ ఎంపికైనట్టు చెప్పారు. జిల్లా స్థాయికి ఎంపిక కావడంతో పిఈటి యాదగిరి, విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

# సమగ్ర సర్వే తో పేదలకు ప్రభుత్వ పథకాలు





## – జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 30(ప్రజా జ్యోతి): ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే దిశగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ తెలిపారు. బుధవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మెప్మా సిబ్బంది, ఆశ వర్కర్లు, రిసోర్స్ పర్సన్, అంగన్వాడి టీచర్లకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ ఎన్యుమరేటర్లకు సర్వేలో చేపట్టాల్సిన విధి విధానాలపై మార్గదర్శకాలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సర్వే చేపట్టే క్రమంలో జ్ఞానము, నైపుణ్యం తో పాటు తమ ప్రవర్తన వైఖరి సున్నితంగా ఉండవలసిన అవసరం ఉందని ఆయన ఆయన హితవు పలికారు.

ప్రజల జీవితాలకు సంబంధించిన విషయం కాబట్టి ప్రొఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను పొందుపరచాలని ఆయన సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన తెలిపారు. తొందరపాటుతో కాకుండా అప్రమత్తంగా వుంటూ ఓపిగ్గా, మన బాధ్యతగా విధులను నిర్వహించాలని ఆయన సూచించారు. శిక్షణ కార్యక్రమంలో సిపిఓ అశోక్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, మెప్మా పీడీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

### ఎంపీడీవో విజయలక్ష్మి.

మోమిన్ పేట్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) వచ్చేనెల 6 నుండి 18 తారీకు వరకుమండలంలోని అన్ని గ్రామాలలో ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో విజయలక్ష్మి సూచించారు. బుధవారం రైతు వేదిక కార్యాలయంలో కార్యదర్శులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లతో, మహిళా సమైక్య సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల యంత్రాంగం సమన్వయంతో సర్వేను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ యాదగిరి, ఆర్ ఐ గోవర్ధన్, ఏవో భూపతి జయశంకర్, ఏపీ ఓ శంకర్, ఏపిఎం రాజు, ఆయా గ్రామాల కార్యదర్శులు, అంగన్వాడీ సిబ్బంది, మహిళా సమైక్య సిబ్బంది, ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు



మోమిన్పేట్ అక్టోబర్ 30( ప్రజా జ్యోతి) గ్రామాలలో దీవాలి జరుపుకునే యువకులు పిల్లలు పెద్దలు అందరూ జాగ్రత్తగా జరుపుకోవాలని వెంకటేశం గౌడ్ సూచించారు బుధవారం మోమిన్ పే ట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామానికి చెందిన నాయకుడు వెంకటేష్ గౌడ్ దీపావళి అంటే దీపముల వరస అని దీపాలు వరుసగా వెలిగించడం టపాకాయలు కాదడం హిందూ సాంప్రదాయాన్ని నిర్గమంగా అనుగుణంగా జరుపుకునే పండుగ అందరూ ఈ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన అన్నారు పిల్లలకు పెద్దలకు జాగ్రత్తగా టపాకాయలు కాల్చాలని కాల్చే దగ్గర చిన్న పిల్లలను ఉంచరాదని ఉద్దేశించి తెలిపారు

## మోమిన్ పేట్ మర్పల్లి మండలల గ్రామ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు



మోమిన్ పేట్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా దీపావళి దీవాలి జరుపుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్రెడ్డి సూచించారు బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో దీపావళి పండుగ ఘనంగా అంగారంగా వైభోగంగా నిర్వహిస్తారని అన్నారు పిల్లలు పెద్దలు టపాకాయలు కాల్చడంలో జాగ్రత్తగా జరుపుకోవాలని చిన్న పిల్లలను టపాకాయలు కాల్చే దగ్గర ఉండనీయకూడదని అన్నారు దీపావళికి పిండివంటలు చేసుకొని పిల్లలు పెద్దలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు

## మృతురాలి అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం



తాండూర్ అక్టోబర్ 30 ప్రజా జ్యోతి:– శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు,బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ తాండూర్ మండలం కొత్లాపూర్ గ్రామానికి చెందిన రాములమ్మ అనే మహిళా అంతిక్రియల కోసం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా మృతురాలు రాములమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపిన డాక్టర్ సంపత్ కుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం చేశారు.

## మృతురాలి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

తాండూర్ అక్టోబర్ 30 ప్రజా జ్యోతి:– తాండూర్ మండలం అంతారం గ్రామానికి చెందిన కొంమ్రెడి పల్లి నర్సింగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఇట్టి విషయం తెలుసుకున్న బి బి జి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ వైద్యులు సంపత్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్ మృతురాలి అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఓదార్చారు. పేదరికంలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలనే ఉద్దేశంతో తనవంతుగా ఆర్థిక సాయం చేశామన్నారు.



## బాలసంచా దుకాణ నిర్వాహకులు, వినియోగదారులు నిబంధనలను పాటించాలి

### –పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్



పరిగి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): బాలసంచా దుకాణ నిర్వాహకులు వినియోగదారులు కచ్చితంగా నిబంధనలను పాటించాలని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. బాణసంచా నిర్వాహకులు ప్రతి దుకాణం వద్ద ఇసుక, నీరు అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. దుకాణాల మధ్య దూరాన్ని అనుమతుల ప్రకారం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఫైర్ అనుమతులు తీసుకోవాలని నిబంధనను అధిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. దీపావళి సందర్భంగా పేకాట ఆడకూడదని, పేకాట ఆడుతూ పట్టుబడితే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. టపాసులు పేల్చే సమయంలో పట్టణ, మండల ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

# పదేళ్ల కాలంలోనే ప్రాజెక్టులు పూర్తి చేసామనడం సిగ్గుచేటు..!

**- కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీల హాయంలో అభివృద్ధి జరగలేదు అనడం విడ్డూరం**

**- పార్టీ మారి పక్కలో చేరిన మాజీ ఎంపి సమాధానం చెప్పాలి**



**వనపర్తి, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):** కేవలం పట్టుమని పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రాజెక్టులను పూర్తి చేసిందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వనపర్తిలో నిర్వహించిన రైతు ధర్నా కార్యక్రమంలో నాయకులు మాట్లాడిన మాటతీరుపై ఎమ్మెల్యే మండిపడ్డారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభించి కోట్ల ప్రజాధనాన్ని దండుకున్నారే తప్ప ప్రాజెక్టు నేటికీ పూర్తి కాలేదని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అన్న చందంగా మారిందని ఆయన ఎద్దేవ చేశారు. ప్రభుత్వ హయాంలో నిర్మించిన కల్వకుర్తి ఎత్తిపోతల బీమా నెట్టెంపాడు లాంటి అనేక ప్రాజెక్టులు అన్నదాతలకు ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం పనులు మాత్రం నేటికీ ప్రశ్నార్ధకంగానే మిగిలి ఉన్నాయని ఆయన విమర్శించారు. పదేళ్ల కాలంలో రైతు రుణమాఫీ చేయని నాయకులు నేడు 10 నెలల్లో రుణమాఫీపై గగ్గోలు పెట్టడం వారి కుచ్చిత బుద్ధికి నిదర్శనమని అన్నారు. రైతుబంధు పేరున రైతులకు సబ్సిడీపై వచ్చే స్పింకులర్లు, డ్రిప్పు పైపులు, రోటవేటర్, కల్టివేటర్, మోటర్లు, వేరుశనగ వరి ఇతర విత్తనాల ధరలను ఆకాశానికి అంటించి రైతులను నిలువునా నడ్డి విరిసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసిన గుత్తేదారులకు వందల కోట్ల బిల్లులు బకాయి పెట్టిన ప్రబుద్ధులు నేడు సుద్దపూస కబుర్లు చెప్పడం దౌర్భాగ్యం అన్నారు. కేవలం ఎన్నికల స్టంట్ కోసం తాత్కాలిక పేపర్లను పుట్టించి చూపి ప్రజలను మోసం చేశారే తప్ప వాటికి సంబంధించిన పూర్తిస్థాయి అనుమతులు గాని నిధులు గాని ఇప్పటివరకు కేటాయించలేదని ఎమ్మెల్యే అన్నారు. పదేళ్లు పాలనలో ఉండి ప్లాట్లు కోల్పోయిన వారికి న్యాయం చేయలేని నాయకుడు నేడు ఒక్కరోజులోనే న్యాయం చేసి చూపే వాడిని అని చెప్పడం ఆయన మోసపూరిత మాటలకు అద్దం పడుతుందన్నారు. వనపర్తి నియోజకవర్గంలో శాసనసభ్యులుగా పని చేసిన రావుల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లెల్ల చిన్నారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిలు ముగ్గురు ఒకటేనని మంగళవారం నిర్వహించిన ప్రజా ధర్నా సభ సాక్షిగా నిరూపితమైందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సభలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రసంగించే క్రమంలో వనపర్తి నియోజకవర్గంలో పలు అంశాలపై చిన్నారెడ్డి మాట్లాడడం లేదని మౌనం వహిస్తున్నారని ఇప్పటికైనా మాట్లాడాలని బాహాటంగా చెప్పడం వారి లోపాయకారి సంబంధాలను బయటపెట్టిందని ఆయన అన్నారు. సభలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రసంగించే సమయంలో పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల హాయంలో అభివృద్ధి జరగలేదని ప్రసంగించి తెలుగుదేశం పార్టీ తరపున రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన రావుల చంద్రశేఖర్ రెడ్డి నవ్వుతూ కూర్చోవడం లోని ఆంతర్యం ఏమిటో ప్రజలకు వివరించాలన్నారు. మద్యం మాంసపు విందులు పెట్టి ప్రజలను క్రూఢీకరించినంత మాత్రాన ప్రజల మన్ననలు పొందలేరని ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై పూర్తి నమ్మకం ఉన్నందునే మిమ్మల్ని ఇంటికి పంపించారని ప్రభుత్వ హామీలను అమలు చేయడంలో ఒకరితో చెప్పించుకునే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదని అన్నారు.



## పౌర హక్కుల దినోత్సవం అవగాహన కార్యక్రమం పాల్గొన్న తహసీల్దార్ వెంకటేష్

**బషీరాబాద్ అక్టోబర్ 30 ప్రజా జ్యోతి** సమాజంలో పౌరులందరూ తమ హక్కును పొందాలని తహసిల్దార్ వెంకటేష్ అన్నారు.బషీరాబాద్ మండలం కొర్విచెడ్ (గని)గ్రామంలో బుధవారం రోజు పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం (హెచ్ డబ్ల్యు ఓ) హాస్టల్ వెల్ఫేర్ అధికారి రాధిక ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బషీరాబాద్ తహసిల్దార్ వెంకటేష్, ఎస్ఐ గఫర్ పాల్గొన్నారు ఈ సందర్భంలో హెచ్ డబ్ల్యు హాస్టల్ వెల్ఫేర్ రాధిక,ఎస్ఐ గఫార్, తాసిల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు సమాజంలో పౌర హక్కుల గురించి తెలుసుకోవాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల గురించి అవగాహన ఉండాలని, సూచించారు, ప్రతి నెల ఆఖరిలో పౌర హక్కుల దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమం ఉంటుందని అన్నారు, బాల్య వివాహాలు చేస్తే కఠినమైన చర్యలు ఉంటాయని, ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ, మాజీ వైస్ ఎంపీపీ ఉల్లప్ప, శివ, విజయ్ కుమార్ గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా కలప తరలిస్తున్న డీసీఎంను పట్టుకున్న పోలీసులు

**-కేసు నమోదు చేసి ఫారెస్ట్ అధికారులకు అప్పగించినట్లు వెల్లడి**





**తాండూర్ అక్టోబర్ 30 ప్రజా జ్యోతి:-** ఏ విధమైన అనుమతులు లేకుండా ఆక్రమంగా కలపను తరలిస్తున్న డీసీఎం ను కరన్ కోట్ పోలీసులు పట్టుకు న్నారు. ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం టిఎస్ 34 టి 1246 నెంబర్ గల డీసీఎం వాహనంలో రాత్రి వేళ అక్రమంగా కలపను తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు అట్టి డిసిఎంను నిలిపివేసి డీసీఎంలో ఏం తరలిస్తున్నారని ఆరా తీయగా అందులో విలువైన కలప ను ఎలాంటి అనుమతులు లేకుండా ఆక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసిన పోలీసులు ఫారెస్ట్ అధికారులకు డిసిఎం ను అప్పగించామని వెల్లడించారు..


## వనపర్తి జిల్లా ఎక్సైజ్ అధికారి ప్రభు వినయ్ సస్పెండ్

**- ఫలించిన రాచాల యుగంధర్ రెడ్డి పోరాటం**

**- హర్షం వ్యక్తం చేసిన బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల**



**వనపర్తి, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) :** వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ ను సస్పెండ్ చేస్తూ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. వనపర్తి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రభు వినయ్ గత 4 నెలల నుంచి విధులకు హాజరు కాకుండా, హాజరు రిజిస్టర్, ఫైళ్లను ఇంటివద్దకే తెప్పించుకుని సంతకాలు చేస్తూ జీతం తీసుకుంటున్నాడని, సర్వీస్ రిజిస్టరులో పుట్టినతేదీ మార్చుకుని, చట్టవిరుద్ధంగా సర్వీస్ పొడిగించుకోవడంతో పాటు సీనియారిటీ లిస్టులో అక్రమాలకు పాల్పడ్డారని బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్, వనపర్తి జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో ప్రభు వినయ్ అవినీతి, అక్రమాలపై విచారణ జరిపిన అధికారులు అతన్ని బుధవారం సస్పెండ్ చేశారు. తన ఫిర్యాదుపై స్పందించి ప్రభు వినయ్ ను సస్పెండ్ చేసిన ప్రభుత్వానికి ఈ సందర్భంగా రాచాల కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం నుండి వేతనం, ఇంటి అద్దె, ఇతర ఖర్చులు(డీఏ), వాహనం పొందుతున్న అధికారులు ప్రజలను ఇబ్బందులు పెట్టడం, ఫిర్యాదులపై స్పందన లేకపోవడం, న్యాయ వ్యవస్థలకు తప్పుడు నివేదికలు ఇవ్వడంపై ఫిర్యాదు చేస్తామని రాచాల చెప్పారు.



OFFICE OF THE COMMISSIONER, PROHIBITION & EXCISE, TELANGANA: HYDERABAD

## ద్విచక్ర వాహనలు ఢీ

**తల్లి కొడుకుకు గాయాలు**



**ధారూర్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)** ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ను మరో ద్విచక్ర వాహనం ఢీకొట్టగా తల్లి కొడుకుకు గాయాలైన సంఘటన బుధవారం నాడు ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.సంఘటనకు సంబంధించిన స్థానికులు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి.బుధవారం నాడు సాయంత్రం అందాజా 04:30 గంటల సమయంలో సంగయ్య పల్లి గ్రామానికి చెందిన ధోని అతని తల్లి లల్లీ బాయ్ సంగయ్య పల్లి గ్రామానికి ధారూర్ నుండి వెళుతూ తహసిల్దార్ కార్యాలయం మూలమలుపు వద్దకి రాగానే మండల పరిధిలోని గురుదొట్ల గ్రామానికి చెందిన శ్రీకాంత్ తన ద్విచక్ర వాహనంతో ఎదురుగా వచ్చి వీరి వాహనాన్ని ఢీకొట్టడంతో రోడ్డు ప్రమాదం జరిగిందని ఇట్టి ప్రమాదంలో లల్లి బాయ్ కుమారుడు ధోని కి గాయాలు అయినట్లు తెలిపారు.కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

# విద్యార్థినిపై అత్యాచారయత్నం

**- ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ సమాజం తలదించుకునేలా వ్యవహరించిన వైనం**
**- పోలీసుల అదుపులో ఉపాధ్యాయుడు**
**- ఉపాధ్యాయునిపై కేసు నమోదు చేయాలి**
**- అత్యాచారానికి పాల్పడిన టీచర్ పై కఠిన చర్యలు చేపట్టాలి**
**- కేసు నమోదు చేసే వరకు వెళ్లేదే లేదని భీష్మించుకుని కూర్చున్న కుటుంబ సభ్యులు**



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు డిగ్రీ విద్యార్థిపై మాయమాటలు చెప్పి అత్యాచారానికి ఒడిగట్టిన సంఘటన బుధవారం అచ్చంపేట పట్టణంలో సాయంత్రం కలకలం రేపింది. కుటుంబ సభ్యులు పోలీసుల వివరాల మేరకు ఇలా ఉన్నాయి అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న టీచర్ సిద్ధార్థ మహదేవ్ అచ్చంపేట పట్టణంలో యువతిపై అత్యాచారానికి ప్రయత్నించగా యువతీ తల్లిదండ్రులకు పోలీసులకు తెలుపడం ద్వారా పోలీసులు ఉపాధ్యాయుని కి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో తీసుకొని వచ్చి విచారిస్తున్నామని ఎస్సై రమేష్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ఉపాధ్యాయునిపై పిటిషన్ ఇచ్చారని కేసు నమోదు చేసుకుని విచారణ జరిపి చర్యలు చేపడతామని ఎస్సై రమేష్ వివరించారు. అంతకుముందు పోలీస్ స్టేషన్ లో యువతి తల్లిదండ్రులు ఉపాధ్యాయునిపై పిటిషన్ అందజేశారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.


## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):**
దీపావళి అమావాస్య పండగ సందర్భంగా వనపర్తి జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు సిబ్బందికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా కుటుంబ సభ్యులతో సంతోషంగా ప్రశాంతమైన వాతావరణంలో పండగ జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు. దీపావళి సందర్భంగా పిల్లలు, పెద్దలు తేడాలేకుండా టపాసులు కాల్చే సమయంలో మహిళలు, పిల్లలు జాగ్రత్తలు పాటించాలని, పిల్లలపై నిఘా ఉంచాలని ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు.

## ఇసుక లారీ,ట్రాక్టర్ పట్టివేత








**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 30:** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి చౌరస్తాలో ఇసుక లారీ మరియు ఇసుక ట్రాక్టర్ ను ఎట్టి ఎతె 30,10,2024,నాడు జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా నుండి గద్వాలకు పరిమితికి మించి ఇసుకను తరలించిన లారీ టీఎస్ 07 యూకే 9882 ఈ నెంబర్ గల లారీనీ ఇటిక్యాల పోలీస్ వారు పట్టుకొని పేపర్స్ ను పరిశీలించగా ఫైన్ గురించి మైనింగ్ డిపార్ట్మెంట్ కు తెలపడం జరిగింది లారీ ఓనర్ శ్రవణ్.హైదరాబాద్. లారీ డ్రైవర్ విశాల్ యాదాద్రి భువనగిరి జిల్లా.వారి మీద కేస్ చేయడం జరిగింది. మరియు ఇసుక ట్రాక్టర్ ను 30,10,2024. తెల్లవారుజామున బీచ్పల్లి నుండి ఎర్రవల్లికి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్ ను పట్టి వేయడం జరిగింది టిఎస్ 33.జి 7131 ట్రాక్టర్ పట్టుకొని ఇటిక్యాల పిఎస్ కు తరలించడం జరిగింది. మున్వర్ పాష ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ సుధాకర్ కేసు నమోదు చేయడం జరిగింది.
ఓనర్ ఆంజనేయులు తిమ్మాపూర్.వీరి మీద కేసు చేసినట్టు ఏఎస్ఐ తెలపడం జరిగింది.

# టిఆర్ఎస్ కృషితోనే విద్యుత్ చార్జీల తగ్గింపు

## టిఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబరాలు




**ప్రజా జ్యోతి అక్టోబర్ 30 జడ్చర్ల :-**
రాష్ట్రంలో 18500 కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతిపాదనను టిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తూ చేసిన పోరాటం తోనే ప్రభుత్వం దిగి వచ్చి ఆ నిర్ణయాన్ని రద్దు చేసుకుందని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కొడ్గల్ యాదయ్య టిఆర్ఎస్ శ్రేణులు అన్నారు ఈ మేరకు బుధవారం జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో టిఆర్ఎస్ శ్రేణులు టపాకాయలు కాల్చి సంబరాలు చేశారు అనంతరం జడ్చర్ల పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ చార్జీల పెరుగుదలపై పోరాటం చేస్తూ వాటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈఆర్సికి విద్యుత్ నియంత్రణ మండలికి ఫిర్యాదు చేశారని విద్యుత్ చార్జీలు పెంచితే చిన్నతర మధ్యతర పరిశ్రమలు మూతపడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు మధ్యతరగతి ప్రజాలమీదా పెను భారం పడుతుందని వారి పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేసిందని దీంతో ఈ ఆర్ సి చైర్మన్ రంగారావు బండ కృష్ణయ్య మనోహర్ రాజు విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారని ఈ నిర్ణయం హర్షదాయకమని ఈ విజయం టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని ఇక పైన కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా శ్రేయస్సు కోరి వారి ఆర్థిక అభివృద్ధి చేకూరే నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతి రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ పిట్టల మురళి నాయకులు దనిష్, శంకర్ నాయక్, నాగిరెడ్డి, కరాటే శ్రీను మహముద్, పరమటయ్య రమేష్, ప్రదీప్ బాలు, సోహెల్, తదితరులు పాల్గొన్నారు

## ఆరు గ్యారంటీలను అమలుపరచాలి

**-కొమ్ము భారత్ డిమాండ్**

**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 30:**
ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, ఆరు గ్యారంటీలను అమలుపరచాలని దళిత హక్కుల పోరాటా సమితి జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తాడూరు మండలం సిరసవాడ గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు మహిళలకు నెలకు ఇస్తామన్న 2500, 4వేల పింఛను,రైతులకు మద్దతు ధర,ఉద్యోగాల కల్పన అన్నింటినీ గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు.గత 12 సంవత్సరాలుగా ఎస్సీలకు రుణాలు లేవని ఎస్సీ కార్పొరేషన్ రుణాలను అమలుపరర్చి లబ్ధిదారులకు ఇవ్వాలని,పత్తికి గిట్టుబాటు ధర క్వింటాలుకు పదివేలు ఇవ్వాలని, అకాల వర్షాలవల్ల పత్తి,ఇతర పంటలకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొత్రాబాలు, భగవంతు, ఆంజనేయులు, వెంకటయ్య,హుస్సేన్,మాసన్న పాల్గొన్నారు.



# దీపావళి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

## కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్, ప్రజా జ్యోతి అక్టోబర్ 30:**
జిల్లా ప్రజలు దీపావళి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బదాబత్ సంతోష్ అన్నారు.ఈ పండుగ ప్రజల జీవితాల్లో మంచినీ తీసుకు రావడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ఆకాంక్షించారు.గురువారం దీపావళి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు,అధికారులకు,ప్రజాప్రతినిధులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.చీకటిని పారద్రోలుతూ వెలుగులు తీసుకువచ్చే ఈ పండుగ ప్రతి ఇంట ఆనందార హరివిల్లుకు వేదిక కావాలని, దీపావళి దివ్యకాంతులు ప్రతి ఒక్కరి జీవితంలోనూ శాంతి శ్రేయస్సు ఆనందాలను అందించాలని చెడుపై మంచి సాధించిన విజయాన్ని దీపావళి సూచిస్తుందని దుష్ట శక్తులపై దైవ శక్తి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుంది అన్నారు. అదేవిధంగా జిల్లాలోని ప్రజలు టపాసులు కాల్చే సందర్భంలో అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ పండుగను ప్రతి ఒక్కరు ప్రశాంతంగా ఆనందంగా జరుపుకోవాలని కలెక్టర్ కోరారు.

## ప్రభుత్వ విధానం ద్వారానే మిల్లర్లకు వరి ధాన్యం సరఫరా

### -అదనపు కలెక్టర్ సీతారామారావు

**నాగర్ కర్నూల్, ప్రజా జ్యోతి అక్టోబర్ 30:**
రైస్ మిల్లర్లు ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే ప్రభుత్వానిబంధనల ప్రకారం కచ్చితంగా బ్యాంక్ గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ ను సరఫరాల కార్పొరేషన్ కు సమర్పించాల్సి ఉంటుందని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోనే సమావేశ భవనంలో వరి ధాన్యం కొనుగోలు పై నూతన విధానాలపై అవగాహన సమావేశాన్ని మిల్లర్లతో నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సీతారామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 27 ద్వారా తీసుకువచ్చిన నూతన విధివిధానాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే మిల్లర్లు కచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్లను సమర్పించాల్సి ఉంటుందని ఇందులో భాగంగా ప్రభుత్వం మిల్లర్లను నాలుగు రకాలుగా విభజించడం జరిగిందని అందులో గతంలో ఎలాంటి బకాయిలు లేని మిల్లర్లు 10 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపార్ట్ చేయాల్సి ఉంటుందని, రెండవ రకం మిల్లర్లు గత బకాయిలతో పాటు పెనాల్టీ ఉన్నవారు 20% బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ అందించాలని, మూడవ రకం మిల్లర్లు 100% బకాయిలు 25 శాతం పెనాల్టీ డిపాజిట్ అందించాలని, నాలుగో రకం మిల్లర్లు డిపాల్టర్లుగా ఉన్న వారికి ధాన్యం కేటాయింపబడదని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే 127 ప్రారంభించడం జరిగిందని కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని వసతులు కల్పించడం జరిగిందని రైతులకు ఎలాంటి సహకారాలు అందించాలని సూచించారు.

# తమిళ్ తలైవాస్ భారీ విజయం

### గుజరాత్ జెయింట్స్‌పై గెలుపు ప్రొ.కబడ్డీ లీగ్ సీజన్-11

**ముషీరాబాద్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) :**
తమిళ్ తలైవాస్ సూపర్ విక్టరీ సాధించింది. గుజరాత్ జెయింట్స్‌ను 44-25తో చిత్తు చేసి ఏకంగా 19 పాయింట్ల భారీ తేడాతో తమిళ్ తలైవాస్ ఘన విజయం నమోదు చేసింది. బుధవారం గచ్చిబౌలిలోని జిఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన ప్రొ కబడ్డీ లీగ్-11వ సీజన్ లీగ్ దశ మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్ అదరగొట్టింది. సీజన్‌లో మూడో విజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్ర స్థానానికి ఎగబాకింది. తలైవాస్ స్టార్ రెయిడర్ నరేందర్ 20 సార్లు కూతకెళ్లి 15 పాయింట్లు సాధించగా.. సచిన్(5 పాయింట్లు), డిఫెండర్ నితేశ్ కుమార్(4 పాయింట్లు), ఆమీర్(4 పాయింట్లు) రాణించారు. గుజరాత్ జెయింట్స్ ఆటగాళ్లలో గుమన్ సింగ్ ఏడు పాయింట్లు సాధించగా, రాకేశ్ మూడు పాయింట్లతో మెరిశాడు. పీకెఎల్ 11లో నాలుగు మ్యాచుల్లో గుజరాత్ జెయింట్స్‌కు ఇది మూడో పరాజయం. గుజరాత్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్ ఆకట్టుకునే ప్రదర్శన చేసింది. ప్రథమార్ధం తొలి పది నిమిషాల్లో ఆధిపత్యం కోసం ఇరు జట్లు గట్టిగా పోటీపడ్డాయి. 11-9తో తమిళ్ తలైవాస్ పైచేయి సాధించింది. కానీ గుజరాత్ జెయింట్స్ రెట్టించిన ఉత్సాహంతో పోరాడింది. డిఫెన్స్‌లో తలైవాస్‌తో సమవుజ్జీగా నిలిచినా రెయిడింగ్‌లో జెయింట్స్ వెనుకంజ వేసింది. తలైవాస్ స్టార్ రెయిడర్ నరేందర్, సచిన్ మెరువగా గుజరాత్ జెయింట్స్ రెయిడర్లలో గుమన్ సింగ్ మాత్రమే మెప్పించాడు. దీంతో ప్రథమార్థం ఆట ముగిసేసరికి తమిళ్ తలైవాస్ 18-14తో నాలుగు పాయింట్ల ఆధిక్యం దక్కించుకుంది. విరామం అనంతరం తమిళ్ తలైవాస్ దూకుడు పెంచింది. తొలి 20 నిమిషాల్లో సాధించిన ఆధిక్యాన్ని.. ద్వితీయార్థంలో తొలి పది నిమిషాల్లోనే సొంతం చేసుకుంది. ప్రథమార్ధంలో ఆలౌట్ కాకుండా జాగ్రత్త పడిన గుజరాత్ జెయింట్స్ సెకండ్ హాఫ్‌లో చేతులెత్తేసింది. జెయింట్స్ కోర్టు ఖాళీ చేసిన తలైవాస్ విలువైన ఆలౌట్ పాయింట్లను ఖాతాలో వేసుకుంది. ఆఖరు నిమిషంలో గుజరాత్ జెయింట్స్‌ను మరోసారి ఆలౌట్ చేసిన తమిళ్ తలైవాస్ ఏకపక్ష ప్రదర్శన చేసింది. చివరి 20 నిమిషాల ఆటలో తమిళ్ తలైవాస్ 26 పాయింట్లు సాధించగా, గుజరాత్ జెయింట్స్ కేవలం-11 పాయింట్లే సొంతం చేసుకుంది.







## ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే శిక్షణ కార్యక్రమం

**కల్వకుర్తి, అక్టోబర్ 30 ( ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 నుండి నిర్వహించబోయే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణనకు సంబంధించిన సమావేశం బుధవారం కల్వకుర్తి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపర్వైజర్లకు,ఎనిమరేటర్లుకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీను సమక్షంలో ఎంపీడీవో వెంకట్రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 75 మంది ఎనిమరేటర్లు హాజరయ్యారని ఎంపీడీవో తెలిపారు. ఈ సమావేశంలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించిన పలు సూచనలు, సలహాలను అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సునీత,ఏపీవో రాజు, ఏపీఎం శ్రీను, ఎంఈఓ శంకర్ నాయక్,మండల పంచాయతీ ఇంజనీర్ షేక్ షబీర్ హుస్సేన్, ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీ ఇంజనీర్ ఆకాష్, పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి ఎనిమరేటర్లు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కులగణనపై ఎంపిడిఓ కార్యాలయంలో శిక్షణ

**(ప్రజా జ్యోతి) వంగూరు అక్టోబర్ 30**
వంగూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఇవ్వాళ నవంబర్ 6 నుంచి ప్రారంభమయ్యే కుల గణనపై గ్రామపంచాయతీ కార్యదర్శులు ఏమునరేటర్లుకు శిక్షణా కార్యక్రమ%శీ% నిర్వహించారు ఈ కార్యక్రమంలో కులగణన ఎలా నిర్వహించాలి ఎయే ప్రశ్నలు అడగాలి ప్రభుత్వం ఇచ్చిన నమూనాలో సమాచారం ఎలా రాయాలి అనే అంశాలను వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయభాస్కర్ తహసీల్దార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## కొల్లాపూర్ ఆర్డీవోగా బన్సీలాల్

**నాగర్ కర్నూల్, అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):**
కొల్లాపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా బన్సీలాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బన్సీలాల్ ఇంతకుముందు గద్వేల్ ఆర్డిఓగా విధలు నివాహిస్తూ ఇటీవలే కొల్లాపూర్ కు బదిలీపై వచ్చారు. ఈనెల 10న జిల్లా పిఆర్ఎల్ఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇంచార్జ్ ఆర్డిఓ గా యాదగిరి బాధ్యతలు చేపట్టారు. కొత్తగా బదలిపై వచ్చిన ఆర్డిఓ బన్సీలాల్ బుధవారము బాధ్యతలు స్వీకరించారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి

**శేరిలింగంపల్లి ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు**

**భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి**

**టపాకాయలు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన**



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):** తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వ చీకట్లు తొలిగి.. ప్రతి ఇంట్లో వెలుగులు నింపే కేసీఆర్ పాలన వస్తుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది.. అభివృద్ధితో ప్రజల్లో సంతోషం నింపాలని, కానీ రేవంత్ రెడ్డి విధ్వంస పాలనతో నగర వాసుల్లో కన్నీళ్లు, వారీ జీవితాల్లో చీకట్లు నింపుతున్నారని మండిపడ్డారు. దీపావళి పర్వదినం సందర్భంగా భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లితో పాటు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపాల పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సందర్భంగా పూజలు, నోములు భక్తిప్రపత్తులతో జరుపుకుంటారని, మిఠాయిలు, బహుమతులు పంచుకుంటారని రవీందర్ యాదవ్ అన్నారు. టపాకాయలు కాల్చేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవలసిందిగా ప్రజలను కోరారు. ప్రజలందరి ఇండ్లలో చీకట్లు తొలగిపోయి వెలుగులు ప్రసరించాలని, శుభాలు జరగాలని రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు.

## 59వ సదర్ సమ్మేళన కార్యక్రమం విజయవంతం చేద్దాం

**భేరి రాంచందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి రాయదుర్గం యాదవ్ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానం కంటెస్టెడ్ ఎమ్మెల్యే భేరి రామ్ చందర్ యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాయదుర్గం దర్గా యాదవ సంఘం సభ్యులు యువజన విభాగం అధ్యక్షులు నాగపురి అశోక్ యాదవ్, దవనబోయిన కబీర్దాస్ యాదవ్, శూలం నిఖిల్ యాదవ్ చేన్నబోయిన అమర్నాథ్ యాదవ్, అల్లాడి అఖిలేష్ యాదవ్, అల్లాడి అభిషేక్ యాదవ్,యాదవ సంఘం సభ్యులు. ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి,పరిసర ప్రాంతాల యాదవ సంఘం పెద్దలు యువజన నాయకులు బంధుమిత్రులు పెద్ద పెద్ద ఎత్తున తరలివచ్చి దీపావళి సదర్ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నేను వస్తున్నాను మీరు,నా బంధుమిత్రులు రావాలని కోరుతున్నాను అని అన్నారు.సదర్ ఉత్సవాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు.


# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జ్యోత్స్నప్రభ పదవీవిరమణ సత్కారం





**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)**

హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్ ప్రిన్సిపాల్ డా.కె. జ్యోత్స్నప్రభ పదవీవిరమణ చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జ్యోత్స్న ప్రభ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్స్, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ప్రస్తుత వైస్ ఛాన్సలర్స్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు బంధుమిత్రులు కుటుంబసభ్యులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోత్స్నప్రభ సోదరుడు మాట్లాడుతూ ఇంజనీరింగ్ పూర్తి చేసి కూడా తెలుగు సాహిత్యం మీద మమకారంతో ఎంఏ తెలుగు చేసి డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలిగా ఎంపికై అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ చేస్తున్నారని అన్నారు. జ్యోత్స్నప్రభ పి.హెచ్.డి పర్యవేక్షకులు ఆచార్య అనుమాండ్ల భూమయ్య మాట్లాడుతూ గురువుల పట్ల ఆమె ఎంతో గౌరవాన్ని చూపిస్తారని,తనమీద గౌరవంతో ఒక మంచి పుస్తకాన్ని రచించి తనకు అంకితం ఇచ్చారని గుర్తుచేశారు.ప్రస్తుత తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు మాట్లాడుతూ పీజీలో రెండు సంవత్సరాలు జూనియర్ అయిన జ్యోత్స్నప్రభ మంచి కవయిత్రి అని కవితాహృదయం కల రచయిత్రి అని ప్రశంసించారు. వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్స్ ప్రొ.జి.యాదగిరి,ప్రొ. డిఎస్.రాజేందర్‌సింగ్ ఆమె అందించిన సేవలను కొనియాడి,పదవీవిరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, బంధుమిత్రులు, కుటుంబసభ్యులు తమకున్న సభా వేదికగా నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దంపతులకు పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఘనంగా సన్మానించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ జ్యోత్స్నప్రభ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసి పదవీ విరమణ చేయడం తనకెంతో సంతోషాన్ని ఆత్మ సంతృప్తిని ఇచ్చాయని అన్నారు.ఇక్కడి సిబ్బంది తనకు ఎంతో సహాయ సహకారాలు అందించారని, ఈ నాలుగేళ్ల కాలం ఏమాత్రం కష్టం అనిపించకుండా సజావుగా సాగిపోయిందని, అందుకు సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాఅన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు,అతిథులు, ఆహ్వానితులు,విద్యార్థినీ విద్యార్థులు కళాశాలకు జ్యోత్స్నప్రభ చేసిన సేవలను కొనియాడారు.



## అధికారుల సేవలు అభినందనీయం

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**%కూకట్ పల్లి, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) :**

విధి నిర్వహణలో సమర్ధవంతంగా పనిచేసి పదవీ విరమణ పొందుతున్న అధికారుల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. జిహెచ్ఎంసి మూసాపేట సర్కిల్ 23 ఉప కమిషనర్ రమేష్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ మల్లేశ్వర్రావు నేడు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో వారినీ శాలువాతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఉద్యోగ జీవితం నుంచి విరమణ పొందినప్పటికీ సామాజిక సేవలను కొనసాగించాలని, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కుటుంబానికి అధిక సమయం కేటాయించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారికి సూచించారు. కార్యక్రమంలో కూకట్ పల్లి ఉప కమిషనర్ కృష్ణయ్య, మాజీ కార్పొరేటర్ బాబురావు, బీ ఆర్ ఎస్ నాయకులు ప్రభాకర్ తదితరులు అధికారులను సన్మానిచ్చారు.

## కడ్తాల్ తాసిల్దార్ ను సన్మానించిన మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**(ప్రజాజ్యోతి అక్టోబర్30/తలకొండపల్లి)**

రంగారెడ్డి జిల్లాకడ్తాల్ మండల కేంద్రంలోబుధవారం తహసిల్దార్ ముంతాజ్ ను కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శాల్వాతో సన్మానించారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో కడ్తాల్ మండల కేంద్రంలో పూర్తైన నూతన భవనంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఎమ్మార్వో ను ముంతాజ్ ను శాలువా కప్పి సన్మానించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ కడ్తాల్ మండల కేంద్రానికి నూతన తాసిల్దార్ కార్యాలయం కోసం తాను ఎంతగానో శ్రమించి అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. మొత్తానికి కడ్తాల్ మండల కేంద్రంలో నూతన ఎమ్మార్వో ఆఫీస్ ప్రారంభమైనందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాలికోట భారతమ్మ నరసింహా గౌడ్ పాండు భిక్య తదితరులున్నారు.

# రంగధాముని చెరువు అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలి...

**- అభివృద్ధి నిర్మాణ పనుల్లో భూములు కోల్పోతున్న వారికి నష్టపరిహారం ఇప్పించే బాధ్యత నాది...**

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...**



**కూకట్ పల్లి, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) :**
ఐడీఎల్ (రంగధాముని చెరువు) అభివృద్ధి పనులను సత్వరం పూర్తి చేసేవిధంగా పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఎల్ చెరువు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు అభివృద్ధి పనుల్లో భూములు కోల్పోతున్న రైతులను పిలిచి వారికి తగిన నష్ట పరిహారం ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. గత కొంత కాలంగా తమ భూముల్లోనుంచి పైప్ లైన్ పనులకు, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ పనులకు అడ్డు తగులుతున్న రైతులు భయపడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నష్ట పరిహారం కింద భూములు కోల్పోతున్న వారికి టిడీఆర్ ఇస్తుందని ఆది ఇప్పించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. సుమారు 19 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గత ప్రభుత్వ హయాంలో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్ చేతులమీదుగా పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కొంతమేరకు పనులు పూర్తి కాగా మరి కొంతమేర పనులు పెండింగ్ లో ఉండటంతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఐడిఎల్ చెరువు పనులు పూర్తి ఐతే చెరువు ప్రాంతం చుట్టూ ప్రక్కల వారికి ఆహ్లాదము అందించడంతో పాటుగా ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్, వ్యాయమం చేసుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పనులు త్వరగా పూర్తి అయ్యేందుకు స్థానికులు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమలో మాజీ కార్పొరేటర్ బాబురావు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్లతో పాటు మున్సిపల్, ఇరిగేషన్, హుడా విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు



**చేవెళ్ల అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల మండల కేంద్రంలోని హైదరాబాద్ బీజాపూర్ రహదారిపై బిఆర్ఎస్ మండలం అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, చేవెళ్ల నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డిల ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ప్రజలపై రూ.18,500 కోట్ల విద్యుత్ ఛార్జీల భారం పడకుండా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా వ్యతిరేకించి అదనపు విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ఈఆర్సీ ఆమోదించకుండా కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మల్లారెడ్డి, నరహరి రెడ్డి, కాసిరే వెంకటేష్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, రామ గౌడ్, తోట చంద్రశేఖర్, నరసింహులు, కృష్ణ, దండు సతీష్, శేరి రాజు, ఘని పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు...

**తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్**



**కూకట్ పల్లి, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)**
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండగ" సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గొల్ల జాన్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో పదేండ్ల చీకటిని పారద్రోలి ప్రజలు వెలుగుల రేఖలను సృష్టించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రజాపాలనపై విషం చిమ్ముతున్న అజ్ఞానులకు, జ్ఞానదీపం వెలగేలా లక్ష్మీదేవి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా గొల్ల జాన్ కోరుకున్నారు. ఈ దీపావళి పండగ ప్రజల జీవితాల్లో వెలుగురేఖలను ఇనుమడింప చేయాలని ఆ భగవంతుడిని కోరుకున్నారు. చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకొని వెలుగుల పండగను సంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.




## బీసీ కమిషన్ అంటే తమాషాగా ఉందా

**రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్**

**సంగారెడ్డి, అక్టోబర్ 30 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



బీసీ కమిషన్ చైర్మన్ అంటే అంత అలుసా.. తమాషాగా ఉందా..? అంటూ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగా రెడ్డిలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో తెలం గాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ బహిరంగ విచారణలో పాల్గొనేందుకు జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన కమిషన్ చైర్మన్, కమిషన్ సభ్యులకు ప్రోటోకాల్ ప్రకారం జిల్లా కలెక్టర్ రిసీవ్ చేసుకోవాలి. కానీ సంగారెడ్డిలో కలెక్టర్ కు బదులుగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్ఓ పద్మజారాణి, ఆర్డీఓ లు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బీసీ కమిషన్ సభ్యులను స్వాగతం పలికేందుకు ప్రోటోకాల్ ప్రకారం కలెక్టర్ రావాలి కదా.? ఎందుకు రాలేదంటూ చైర్మన్ నిరంజన్ అక్కడికి వచ్చిన అధికారులను ప్రశ్నించారు. బీసీ కమిషన్ అంటే కలెక్టర్ కు అంత అలుసా.. జిల్లాకు వస్తే ప్రోటోకాల్ పాటించరా..? కమిషన్ అంటే తమాషాగా ఉందా..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ రాకపోతే నేనెందుకు నేను హైదరాబాద్ వెళ్లిపోతా.. మీటింగ్ కు హాజరుకాను అన్నారు. కలెక్టర్ బీసీ కమిషన్ కు అవమానం కలిగించారని, దీని పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాంబర్ కు వెళ్లి వెళదామని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అనగా అవసరం లేదు. మీటింగ్ హాల్ ఎక్కడుంది.. నేరుగా అక్కడికే వెలదాం.. కలెక్టర్ ను చాంబర్ లోనే ఉండమని మీటింగ్ కు రావద్దని చెప్పండంటూ ఆగ్రహిస్తూ సమావేశానికి వెళ్లారు.



## వరద బాధితులకు దుప్పట్లు, నిత్యవసరలో సరుకులు పంపిణీ చేసిన లైన్స్ క్లబ్....

**కూకట్ పల్లి, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ లో వరద బాధితుల సహాయార్థం లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఎమర్జెన్సీ గ్రాంట్ తో వరద బాధితులకు బుధవారం దుప్పట్లు, నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ డి . కోటేశ్వరరావు, రీజినల్ చైర్ పర్సన్ వి . శ్రీనివాసరావు, సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ సురేష్ జగనేని, లైన్స్ క్లబ్ బంజారాహిల్స్, లైన్స్ క్లబ్ ఆఫ్ మెగాసిటీ ప్రతినిధులు, కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, బండారి ప్రసన్న ఆంజనేయులు పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునేదే దీపావళి పండుగ...

**మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్...**



**కూకట్ పల్లి, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) :**
దీపావళి పండుగ సందర్భంగా బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ రాష్ట్ర ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని, ఆ లక్ష్మీదేవి కటాక్షం అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని హిందూ బంధువులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఫతేనగర్ బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్, రఘు, కూకట్ పల్లి నాయకులు దుర్గాప్రసాదరావు, ప్రశాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు అధికారులకు పట్టవా..

## త్రాగునీటి కష్టాలు తీర్చండి కొప్పుల నర్సింహ్మా రెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

మన్సూరాబాద్ డివిజన్, బెతస్థ కాలనీలో గత కొన్ని నెలలుగా మంచినీటి సరఫరా మరీ లో ప్రెషర్ వస్తుందని స్థానికులు దృష్టికి తీసుకురావడంతో కాలనీలోని ప్రతి ఇంటికి సంబంధించిన మంచినీటి సరఫరాను పరిశీలించడం జరిగిందని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో మంచినీటి సరఫరా లో–ప్రెషర్ సమస్య తీవ్రంగా ఉందని దీపావళి పండుగ నేపథ్యంలో మంచినీటి కొరత ఉంటే ప్రజల యొక్క అవసరాలు ఎలా తీర్చుకుంటారని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మరియు ఎస్ బి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహారించడం సరైంది కాదని మండిపడ్డారు. హిందువుల పండుగలకు ఒక విధంగా ఇతర మతాలకు సంబంధించిన పండుగలకు సకల సౌకర్యాలు కల్పనకు



కృషి చేస్తున్న ప్రభుత్వం అధికారులు హిందువుల మనోభావాల పట్ల చిన్నచూపు చూడడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. డివిజన్లో మంచినీటి సమస్యను వెంటనే అధికారులు తగిన చర్యలు చేపట్టి సమస్యను తీర్చవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పృథ్వీరాజ్, ధన్ రాజ్, వెంకటేశ్వర్లు, జనార్దన్ రెడ్డి, విజయం వేణు, కుమారి, రమణ తదితరులు పాల్గొన్నారు.



## అల్వాల రైతు వేదికలో కుల గణన మీద శిక్షణ

కేశంపేట అక్టోబర్ 30 ప్రజా జ్యోతి

కేశంపేట మండల పరిధిలోని అల్వాల గ్రామంలోని రైతు వేదికలో బుధవారం మండల ప్రత్యేక అధికారి రాజా రత్నం గారి ఆధ్వర్యంలో ఆర్థిక సామాజిక విద్యా రాజకీయ మరియు కుల గణన మీద శిక్షణ తరగతులు మూడు బ్యాచ్లుగా నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి 135 మంది యెన్యూమారే టర్లు14 మంది సూపర్వైజర్లకు ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అజామలీ ఎంపీఓ కృష్ణయ్య మండల స్టేక్నికల్ అధికారి శ్రీమతి .కిరణ్ మండల వ్యవసాయ అధికారి శిరీష పంచాయతీరాజ్ ఏఈ నర్సింగరావు మిషన్ భగీరథ ప్రదీప్ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొనట్లుగా తెలిపారు

## చేవెళ్ల ఎంపీ కనపడడం లేదు

### – పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు



చేవెళ్ల అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):


చేవెళ్ల ఎంపీ కనపడటం లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, చేవెళ్ల నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్లో చేవెళ్ల ఎంపీగా గెలిచినప్పటి నుంచి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కనిపించడం లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేవెళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చేవెళ్ల ఎంపీగా గెలిచిన నాటి నుండి నేటి వరకు చేవెళ్లలో కనబడటం లేదని అన్నారు. అదేవిధంగా చేవెళ్ల ప్రాంత అభివృద్ధిని మరిచారని అన్నారు. చేవెళ్ల ప్రాంత ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి గురించి పట్టించుకోవటం లేదని అని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మల్లారెడ్డి, నరహరి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్, కసిరె వెంకటేష్, బ్యగారి నర్సింలు, నరసింహులు, కృష్ణ, దండు సతీష్, శేరి రాజు, ఘని, నరేందర్, ఎల్లేష్, అరిఫ్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్డీఓను మర్యాదపూర్వకంగా కలిసిన తహసిల్దార్లు

చేవెళ్ల అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):

చేవెళ్ల ఆర్డిఓ బాధ్య తలు స్వీకరించిన చంద్రకళను మొయినాబాద్ ఎమ్మార్వో గౌతం కుమార్ చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆర్డీఓ కార్యాలయం సిబ్బంది చేవెళ్ల, మొయినాబాద్ తహసిల్దార్ లతో పాటు ఎమ్మార్వో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## తెలంగాణ లో తెలుగు దేశం పార్టీ సభ్యత ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ వెల్లడి

మొయినాబాద్ అక్టోబర్ 30, (ప్రజాజ్యోతి)

తెలంగాణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని కార్యకర్తల సంక్షేమం కొరకు నిరంతరం పోరాడుతుందని చేవెళ్ల పార్లమెంటు కన్వీనర్ శేర్లింగంపల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కాట వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం మొయినాబాద్ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షుడు ఎల్గని యాదయ్య గౌడ్ అధ్యక్షతన చేవెళ్ల పార్లమెంటు స్థాయి సభ్యత్వ సన్నాహక సమావేశం ముఖ్య కార్యకర్తలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన తెలుగుదేశం పార్టీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ షేర్ లింగంపల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కాట వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం కొరకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంటుందని వెల్లడించారు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను ఎప్పుడు వారికి తోడుగా ఉంటుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి ప్రతి ఒక్క కార్యకర్త నిరంతర దృశ్యాలని వెల్లడించారు. అందులో భాగంగానే సభ్యత నమోదు కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని ముఖ్య కార్యకర్తలకు సూచనలు చేశారు అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయనను తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కార్యకర్తలు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో గూడెపు రాఘవులు షాబాద్ మాణిక్యం తామోదన్ రావు షాబాద్ ప్రవీణ్ కుమార్ .మల్లికార్జున్ యాదవ్. సత్యనారాయణ. యాదయ్య గౌడ్ .ఎస్ కే జావేద్ ఎస్ కే ఆమీర్ విష్ణువర్ధన్ రెడ్డి. నాగరాజు గౌడ్. ప్రవీణ్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి రైతువేదికలో సుపర్వైజర్లుతో ట్రైనింగ్ నిర్వహించిన అధికారులు





(ప్రజాజ్యోతి అక్టోబర్30/తలకొండపల్లి) తలకొండపల్లి మండల కేంద్రంలోని బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, రైతు వేదికలో 3 సెంటర్లలో 120 మంది ఎన్యూమనేటర్లు,10మంది సుపర్వైజర్లు తో సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ, కులసర్వే అంశంపై ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ముత్యాలు, ఎంపీడీవో శ్రీకాంత్, తహసీల్దార్ నాగార్జున, ఎంపీఓ రఘు, మండల పంచాయతి అధికారి శ్రావణ్, ఆర్ ఐ మంజుల, ఎన్యూమనేటర్లు, సుపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టువస్త్రాలంకరణ పాల్గొన్న సిఎల్ శ్రీనివాస్ యాదవ్



(ప్రజాజ్యోతి అక్టోబర్30 /తలకొండపల్లి) మండల పరిధిలోని బుధవారం ఖానాపూర్ గ్రామం చెందిన సప్పిడి నర్సింహ కూతురు, కుమారుడి నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను అక్షంతలు వేసి ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాములు,బాలయ్య,ఆంజనేయులు ,విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్లోని బి డి ఎల్ కాలనీ లో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్లోని బీడీఎల్ కాలనీలో పర్యటించి కాలనీవాసులు సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో ప్రధానంగా పారిశుద్ధ్య మరియు కాలనీలో పలు సమస్యలను కార్పొరేటర్ వివరించడం తో స్పందించిన వారు శానిటేషన్ జవాన్ యాదయ్య తో మరియు సూపెర్వైసోర్ వెంకట్ తో కాలని వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాలనీ పరిసరాలు ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగింది. అదేవిధంగా కాలనీలో ఉన్నటువంటి సమస్యలు కూడా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని కార్పొరేటర్ కాలనివాసులకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు

# 2025 ఆర్థిక సం.లో రూ.600 కోట్ల ఆదాయం లక్ష్యం

## వెరాండా లెర్నింగ్ సొల్యూషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేష్ కల్పతి

**ముషీరాబాద్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) :** ఎడ్యుకేషన్ టెక్నాలజీ కంపెనీ, విద్యారంగంలో ఎండ్-టు-ఎండ్ సొల్యూషన్స్ అందించే లిస్టెడ్ సంస్థ అయిన వెరాండా లెర్నింగ్ సొల్యూషన్స్ లిమిటెడ్ 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.600 కోట్ల ఆదాయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెరాండా లెర్నింగ్ సొల్యూషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చైర్మన్ సురేష్ కల్పతి బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 2018లో కల్పతి ఏజీఎస్ గ్రూప్ స్థాపించిన ఈ కంపెనీలో 55 శాతం వాటా ఉందన్నారు. వివిధ సంస్థల కొనుగోళ్ల ద్వారా కంపెనీ శరవేగంగా విస్తరించిందన్నారు. 2023 మేలో రూ.400 కోట్ల విలువైన ఏడు కంపెనీలను కొనుగోలు చేసిందని, గత నెలలో జరిగిన 6వ వార్షిక సర్వసభ్య సమావేశంలో, కంపెనీ తన వృద్ధి, విస్తరణ ప్రణాళికలకు నిధులు సమకూర్చడానికి నాన్ కన్వర్టబుల్ డిబెంచర్లు, బాండ్లు లేదా ఇతర సాధనాల జారీ ద్వారా రూ.1,000 కోట్ల వరకు రుణ పరిమితిని పెంచడానికి ఆమోదం తెలిపిందన్నారు.

Veranda

# అభివృద్ధి పథంలో ఎల్బీనగర్

## ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడా వద్ద నూతనంగా నిర్మిస్తున్న సీ.సీ.రోడ్డు పనులను ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులచే కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి రోడ్డు పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా అడ్డుగా స్తంభాలు,ట్రాన్స్ఫార్మర్స్,డబ్బాలు,ప్రైవేట్ స్తంభాలు తొలగిస్తే రోడ్డు ఇంకా వైశాలంగా అవుతుంది అని తెలిపారు.గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఇట్టి రోడ్డు పనులు పూర్తి అయితే ఫ్లైఓవర్ నిర్మించడానికి ఎంతో వీలు అవుతుంది అని తెలిపారు.ప్రస్తుతం ఇట్టి రోడ్డు నందు ఉదయం మరియు సాయంత్రం పూట తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతున్న నేపథ్యంలో ఇక్కడ ఒక ఫ్లైఓవర్ నిర్మిస్తే బాగుంటుంది అని ఆలోచన చేయడం జరిగిందని తెలిపారు.అట్టి పనుల్లో భాగంగా స్థానిక వ్యాపారస్తులు అధికారులకు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు.అలాగే ఇట్టి రోడ్డు విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు నిర్మాణం చేయాలని ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,డివిజన్ అధ్యక్షులుతూర్పాటి చిరంజీవి,చెరుకు ప్రశాంత్ గౌడ్,సతీష్ యాదవ్,చెరుకు జంగయ్య,ఎల్.బి.నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు, జీ.హెచ్.ఎం.సీ.అధికారులు దీపక్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

- మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి
- ఎంపీడీఓ నరేందర్ రెడ్డి
- సామాజిక, రాజకీయ, ఆర్థిక కుల సర్వేపై శిక్షణ
- సర్వే నిర్వహణపై చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం
- సమగ్ర సర్వే కోసం గ్రామాల్లో ప్రజలంతా సహకరించాలి



**యాచారం, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):** వచ్చేనెల 6 నుంచి నిర్వహించనున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి, విద్య, కుల ఇంటింటి కుటుంబ సర్వేను సమగ్రంగా, పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. ఎంపీడీవో, ఐకెపి కార్యాలయాలతో పాటు చౌదర్పల్లి రైతు వేదిక వద్ద సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల సర్వే నిర్వహించనున్న ఎన్యూమరేటర్లకు, సూపర్వైజర్లకు బుధవారం ఎంపీడీవో, ప్రత్యేక అధికారి సర్వే నిర్వహణకు చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతోందని సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరించనున్నారని అన్నారు. సర్వేలో ఏ అవకతవకలు చోటు చేసుకోకుండా ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సర్వే పారదర్శకంగా ఉండాలని ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పక్కగా నిర్వహించాలని ఏ ఒక్క విషయంలో పొరపాట్లు దొర్లకుండా అన్ని విషయాలను సమగ్రంగా సేకరించాలని తెలిపారు. గ్రామాల్లో అన్ని కుటుంబాల వారు సర్వే నిర్వహణ సజావుగా జరిగేలా సర్వేకు సహకరించాలని అన్నారు. శిక్షణలో తహసిల్దార్ అయ్యప్ప, ఎంపీఓ శ్రీలత, ఏఎస్ఓ కవిత, ఎంఈఓ పాండురంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నూతన శ్రేణి అగరుబత్తి' ఫ్యూజన్' ను విడుదల చేసిన ఐటిసి మంగళ్‌దీప్

**ముషీరాబాద్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) :**

ప్రముఖ అగరుబత్తి బ్రాండ్లలో ఒకటైన ఐటిసి మంగళ్‌దీప్ తమ తాజా శ్రేణి అగరుబత్తి మంగళ్‌దీప్ ఫ్యూజన్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ మ్యాచెస్, అగరుబత్తి వ్యాపార విభాగం చీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తాయల్ మాట్లాడుతూ క్లాసిక్, ఆధునిక పరిమళాల యొక్క వినూత్న మిశ్రమమైన ఈ అగరుబత్తి, తమ వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరిచడం లక్ష్యంగా చేసుకుందన్నారు. ఆధునికతను స్వీకరించినప్పటికీ తమ ఆధ్యాత్మిక అభ్యాసాలను అనుసరించాలని కోరుకునే వారి కోసం మంగళదీప్ ఫ్యూజన్ రూపొందించ బడిందన్నారు. మంగళదీప్ ఫ్యూజన్ అన్ని స్టోర్ లతో పాటూ ప్రముఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉందని, త్వరలో ఇ-కామర్స్ స్టోర్‌లలో అందుబాటులోకి రానుందని చెప్పారు.







# నాగయ్య కాంబ్లేకు ఆత్మీయ వీడ్కోలు

**హైదరాబాద్, ప్రజా జ్యోతి**
సమాచార శాఖలో మాసబ్ట్యాంకు, హైదరాబాద్‌లలో 39 సంవత్సరాలు అదనపు డైరెక్టర్‌గా ఎనలేని సేవలు అందించి బుధవారం పదవీ విరమణ పొందుతున్న నాగయ్య కాంబ్లేకు స్పెషల్ కమిషనన్ హరీష్, సహచర ఉద్యోగులు ఆత్మీయ వీడ్కోలు పలికి వారి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అందరితో స్నేహంగా మెలిగి మచ్చలేని మంచి మనసున్న గొప్ప వ్యక్తి నాగయ్య కాంబ్లే అని ఆయన సేవలను కొనియాడారు.

ఈ సమావేశంలో జేడీలు జగన్, శ్రీనివాస్, డీడీ వై.వెంకటేశ్వర్లు, అదనపు డైరెక్టర్ కిశోర్‌బాబు, జితేందర్, దుర్గాప్రసాద్, అనిల్, నరేష్, చిరంజీవి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





